# పదవీ మిఠాయిలు పంపకానికి సిద్ధం?

జిల్లాలో పదవుల పంపకం ప్రారంభింపబోతున్నట్లున్నారు ముఖ్య మంత్రి. పదవి ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఎదురుచూస్తున్న కార్యక్రమం ఇది. జనార్దన రెడ్డికి

**పిసిసి ఎన్నిక ముగియగానే కొందరి నోళ్ళను తీపి చేయబోతున్నాడు ముఖ్యమంత్రి**

జిల్లాలో అపారమైన అనుచర వర్గం వుంది. ఆయన పదవిలో లేని ఏడు సంవత్సరాలూ కనిపెట్టుకొని వున్న వారు పెద్ద సంఖ్యలో వున్నారు. అందరితోనూ ఆయనకు ఏదో ఒక రూపంలో మొగమాటాలున్నాయి. కష్టాల్లో ప్రక్కన నిలబడినందుకు, అప్పుడు తమను పదవులతో కనికరించడం జనార్దన రెడ్డి బాధ్యత అని భావించే వారూ వున్నారు.

అయితే ఎందువల్లనో ముఖ్యమంత్రి ఏడాదిపైన ఈ సమస్యను నానవేశారు. ఏదీతేల్చి చెప్పకుండా వాయిదా వేస్తూ వచ్చారు. ఉన్న పదవులు తక్కువ కావడం, ఆశించే వారి సంఖ్య ఎక్కువ కావడం ఈ నాన్పుడుకు కారణం కావచ్చు. ఒకరికి ఇచ్చి పదిమందిని అసంతృప్తి పరచేకంటే ఎవరికీ ఇవ్వకుండా అందర్నీ ఆశలలో వుంచడం సమంజసమని ముఖ్యమంత్రి భావించి నట్లున్నారు.

జిల్లాలో సూళ్ళూరుపేట నుంచి ఉదయగిరి వరకు జనార్దనరెడ్డి శిష్యకోటి చాలానే వుంది. రాష్ట్ర స్థాయి పదవులాశించే వారు, జిల్లా పదవులు కోరేవారు, తాలూకా పరిధికి పరిమితమైన కమిటీలు, గిమిటీలు ఇచ్చినా తృప్తి పడేవారు–ఇట్లా వివిధ స్థాయిలలో వుంది శిష్యకోటి. రాష్ట్ర స్థాయి పదవులు కోరేవారిలో ప్రథములు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి. ఆయన కన్ను అపెక్స్ వరకూ చూస్తున్నాను. బెజవాడ గోపాల

కొరవ 6 పేజీలో



10 తేది నర్రవాడలో జరిగిన షష్టిపూర్తి మహోత్సవంలో మాదాల తిమ్మయ్యను సన్మానిస్తున్న ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి

## పినాకినీ తీరం

### ఇదేం వేలం వెర్రి !

సూర్యోదయం మొదలు నిద్రాసమయం వరకు అన్ని వేళలా ఆనందంలో మునిగి వుండే మిత్రుడొకరు మొన్న ఇల్లు వెతుక్కుంటూ వచ్చాడు. విద్యాధికుడు, మంచివాడు, రచయిత కూడా. అయితే ఏం ప్రయోజనం – అతడ్ని చూచినపుడల్లా అయ్యో అని నొచ్చుకోవడం తప్ప చేయగలిగింది ఏమీ లేదు.

ఆ స్థితిలో కూడా అతను మాట్లాడే ప్రతి మాటా అర్థవంతంగా వుంటుంది. అతను ఎత్తుకుంటూనే ఏమిటీ వేలం వెర్రి – ప్రజలు ఇంత దిగజారి పోతున్నారేమిటి – విలువలు ఇంత పడిపోయినా యేమిటి అని మొదలు పెట్టాడు. సింగిల్ విండో అధ్యక్షుడిగా ఎన్నికైనా పత్రికల్లో అభినందనల పరంపరా? పంచాయితీ సభ్యుడైనా పత్రికలలో ప్రశంసా ప్రకటనలా? అందులోనూ రాజీవ్ గాంధీ మొదలు ముఖ్యమంత్రి, జిల్లామంత్రి, తమ అభిమాన శాసనసభ్యుడు – స్థానిక నాయకుడుగా ఎన్నికైన వ్యక్తి బొమ్మల నుండి తన బొమ్మవరకు ప్రకటించు కోవడమా ? అసహ్యంగా, రోతగా లేదూ ? 'మెప్పు' వ్యవహారంగా, కృత్రిమాభిమానంగా, అతిశయంగా, వికారంగా, విడ్డూరంగా వెగటుగా లేదూ ? పూర్వం ఇటువంటి వెర్రి వ్యామోహాలు ఎరుగుదుమా? ఏమిటీ సంస్కృతి ? – అతని మాటలివి.

వాస్తవమే. కొత్త సంస్కృతే. కొత్త సాంప్రదాయమే ఇది! ఇది ఒక పార్టీకో, ఒక వర్గానికో పరిమితమైంది కాదు. కాలం మారుతున్నది; తరం మారుతున్నది; విలువలు మారు తున్నాయి; సంస్కృతులు సాంప్రదా యాలుకూడా మారుతున్నాయి. ఆ మార్పుల కారణంగా వచ్చిన మార్పే ఇది. పాత వారికి ఇది కొత్తగా వుండ వచ్చుగాని, కొత్త వారికి ఈమోతాదు తక్కువగానే వుంటుంది. 1992 లో వుంటూ, ఏ 1932 నాటి పరిస్థితులతో పోల్చుకొని ఆశ్చర్యపడడం, ఆవేదన చెందడం అవివేకమే అవుతుంది. కాలం తీరే ఇంత అనుకుంటే, మనుషుల స్వభావాలు ఇంతే ననుకుంటే, నలు గురితో నారాయణ గా సర్దుకొని పోతేనే మనశ్శాంతి. లేకుంటే బూజుపట్టిన అభిప్రాయాలు గలవాడుగా, కాలదోషం పట్టిన వాడుగా, బ్రతకలేని వాడుగా, ఛాందసుడుగా జమకడతారు; అటువంటి వారిని వింత మనుషులుగా చూస్తారు. సరేనా!

1937 ప్రథమ కాంగ్రెస్ మంత్రివర్గం నుండి చూస్తున్నాను. తాలూకా బోర్డులు, జిల్లా బోర్డులు – జిల్లా పరిషత్తులు – జిల్లా ప్రజా పరిషత్తుల నుండి చూస్తున్నాను. జాతీయ అభివృద్ధి బ్లాకుల నుండి మండల ప్రజాపరిషత్తుల వరకు చూస్తున్నాను. ప్రాథమిక సహకార సంఘాల నుండి సింగిల్ విండోల

కొరవ 6 పేజీలో

# పంజాబ్ ప్రజలు కాంగ్రెస్‌నే ఆదరించారు!

అనూహితంగా పంజాబ్ ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసం ప్రకటించారు. ప్రపంచాన్నే విస్మయపరచే పరిణామం ఇది. ఈ వార్త వ్రాసే సమయానికి వెలువడిన

**ఈ వారం విశేషాలు**

వార్తలను బట్టి అకాలీ పార్టీలలో ఒకటైన పాటియాల మహారాజు పార్టీ (అకాలీ–కాబూల్) ప్రజాదరణ పొందలేకపోయింది. కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది.

ఆరు ప్రధాన అకాలీ పార్టీలు ఎన్నికల బహిష్కరణ చేసినా, తీవ్రవాదులు చంపుతామని బెదిరించినా 25 శాతం మంది ప్రజలు ఓటింగ్‌లో పాల్గొని, ప్రజాస్వామ్యం పట్ల తమ మక్కువ చూపడం అసాధారణ విషయం. ప్రధాని శ్రీ పి.వి. సుదృఢ నిర్ణయానికి లభించిన విజయం ఇది. అయితే పంజాబ్‌లో అకాలీల ప్రభుత్వం ఏర్పడివుంటే, తీవ్రవాద సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తీసుకునే చర్యల పట్ల శిక్కు వర్గాలలో నమ్మకం ఏర్పడి వుండేది.

* * *

తమిళనాడులోని కుంభ కోణంలో మహామహాల పుణ్యాది సందర్భంగా పుష్కర స్నానం కోసం వచ్చిన లక్షలాది మంది భక్తుల మధ్య త్రొక్కిడి ఏర్పడడంతో, ఒక వంతెన రెయిలింగ్, ఒక భవనపు పై కప్పు భాగం విరిగిపడి 48 మంది

కొరవ 6 పేజీలో




# సానుభూతి

మాకు అత్యంత ప్రీతి పాత్రులు

మా అభివృద్ధికి కారకులు, మంచి మనసున్న సోదరులు

**డేగా సుందర రామ రెడ్డి, డేగా రామ గోపాల్‌రెడ్డి**

**డేగా నరసింహా రెడ్డి గారలు తమ తల్లి**

**డేగా శేషమ్మ గార్ని**

కోల్పోయి నందుకు, వారికి, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నాము.

కె.ఎ. బాలకృష్ణన్ - లత

ప్రొప్రయిటర్లు

రాధామాధవ్ & నర్తకి క్యాంటీన్లు, నెల్లూరు

# నిర్యాణము



మా ఇంటి దీపం

## శ్రీమతి డేగా శేషమ్మ (91 సం. )

16.2.92 తేది ఆదివారము ఉదయం 6.30 కు స్వర్గస్థులైనారు.
ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ

కుమారులు

**డేగా సుందరరామిరెడ్డి, రామగోపాల్ రెడ్డి, నారసింహారెడ్డి**

కోడళ్ళు

**జయలక్ష్మమ్మ, సత్యవతమ్మ, దొరసానమ్మ, పుష్పవేణమ్మ**

మనుమలు మరియు మనుమరాండ్రు

దయాకరరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, దశరథరామిరెడ్డి, భక్తవత్సల రెడ్డి,
దేవకుమార్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకటరమణారెడ్డి, రామిరెడ్డి,
వసుంధరమ్మ, ప్రమీల, విజయమ్మ, నిర్మల, శ్రీలక్ష్మి, సరళ,
సంపూర్ణ, బాలనాగమ్మ, కుమారమ్మ, అలివేణమ్మ, స్వర్ణమ్మ,
ముని మనుమలు, మునిమనుమరాండ్రు.

**సంతాపాన్ని తెలియబరిచిన బంధుమిత్రులకు
మనఃపూర్వక కృతజ్ఞతలు**

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore.